VICTORY

విక్టరీ

# మాభూమి



# మాభూమి

✍

డా॥ జి.వి.పూర్ణచంద్

వెల : 30/-



# మా భూమి

నానాటికీ పెరిగిపోతున్న ఆర్థికపరమైన అవ్యవస్థగాని, జనజీవితానికి సంబంధించిన దైనందిన సమస్యల్నిగాని, ప్రజలందరూ సమానంగా పట్టించుకోరు. పెచ్చుమీరిన అవినీతి, దాష్టీకాలకు అన్ని సామాజికవర్గాలు నిరంతరం బలిపశువులౌతూ వుంటాయి. కానీ, తక్కినవారు తమదాకా వచ్చినప్పుడు చూడవచ్చనే ధోరణితో వ్యవహరించడం మనలో ఎక్కువ మందిలో కనిపించే ఒక దుర్లక్షణం !

ఆంధ్ర, తెలంగాణా వేర్పాటు ఉద్యమాలు స్వతంత్ర భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత మూడుసార్లు చెలరేగాయి. కొంతమంది పనిగట్టుకొని, రావణ కాష్ఠంలా దాన్ని చిరకాలం రగిల్చివుంచాలనే ధ్యేయంతో పాటుపడుతుంటారు.

కానీ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి, తెలంగాణాను ఇంకా నిజాం పీడిత ప్రాంతంగా దోపిడీదారుల కోరల్లో చిక్కి విలవిల్లాడుతున్నరోజుల్లో, ఆలోచించగల్గిన, కొద్దిపాటి సామాజిక దృష్టికల్గిన ప్రతి తెలుగువాడూ ఆంధ్రదేశంలో తెలంగాణాపట్ల సానుకూలంగా స్పందించాడు.

తెలంగాణా ప్రజలు ఆంధ్రప్రాంతం వారికి ప్రత్యక్షసోదరులు. ఒకే తల్లికి పుట్టిన బిడ్డలు – వారి బాగూ మన బాగూ వేరు కాదు... అనే భావనతోనే, ఆనాడే కాదు, ఈనాడూ ఆంధ్రప్రాంతంలో కవులూ కళాకారులూ, అభ్యుదయ వాదులు తెలంగాణా ప్రజల సమస్యలపట్ల తీవ్రంగానే ప్రతిస్పందించారు. స్పందిస్తున్నారు కూడా !

ఆ క్రమంలో వెలువడిన రచనలలో మా భూమి ముఖ్యమైంది.

“మా భూమి” నాటకం చూసి బైటకు వచ్చిన తర్వాత మనం మళ్ళీ మామూలు స్థితిలోకి రావడానికి చాలా సమయం పడ్తుంది. ఆనాటి నిజాం ప్రభుత్వ పాలనా

విధానంలోని కర్కశత్వం గురించి తెలియనివారు ఈ నాటకాన్ని చూసినప్పుడు, తాను ఒక నిజమైన జీవితంలోకి వెళ్ళి అక్కడే జీవిస్తున్న అనుభూతిని పొందుతారు.

'మా భూమి' నాటకం ఆ విధంగా సాటి తెలుగు ప్రజలు పరాయి పాలనలో పడ్తున్న అవస్థల్ని సభ్య సమాజానికి పరిచయంచేసి ప్రచారం చేయడానికి ప్రముఖంగా తోడ్పడింది.

తెలంగాణాలోని నిజాం రాచరిక వ్యవస్థ మొత్తాన్ని ఈ నాటకం ప్రతిబింబిస్తుంది. ఈ నాటకంలోని ప్రతిపాత్ర ఒక్కొక్క వ్యక్తికాదు. ఆ తరహా మనుషులందరి సమష్టి ప్రతినిధి!

మాభూమి నాటకంలో పాత్రలు రెండు పక్షాలకు చెందినవి. ఒకటి ప్రభుత్వ పక్షం. రెండు ప్రజాపక్షం. ఏ పాత్ర భాష ఆ పాత్ర మాట్లాడుతుంది.

వీరారెడ్డి కథానాయకుడు. అభ్యుదయవాది.

రామిరెడ్డి, సుభాన్, దాదాసాహెబ్‌లు భిన్న మనస్తత్వాలు కల్గిన రైతులు.

యల్లమంద ఆలోచించే అలవాటులేని ఆవేశపరుడు.

జగన్నాథరెడ్డి దేశ్‌ముఖ్ గర్వాంధుడు.

పట్వారీ (కరణం) వెంకట్రావు తను చేసేది తప్పని తెలిసి చేసే మూర్ఖుడు.

రౌడీ మస్తాన్, దేశ్‌ముఖ్‌కు ఎడం చెయ్యి.

సీతమ్మ వీరారెడ్డి భార్య. కమల వీరారెడ్డి చెల్లెలు.

అమీన్ ఇన్‌స్పెక్టర్.

ఇవన్ని ఎవరి మనస్తత్వం వారిదే అన్నట్లు ప్రవర్తించే పాత్రలు. అభ్యుదయశక్తులు. అభ్యుదయ నిరోధక శక్తుల మధ్య ఈ కల్పిత ఆలోచనాపరమైన స్పష్టమైన విభజన రేఖ ఈ పాత్రలో కన్పిస్తుంది. ఇవి వ్యక్తుల స్వంత కష్టసుఖాలు కావు. ఈ పాత్రలన్నీ కలిసిన వ్యవస్థ అది. వ్యవస్థలోని కష్టసుఖాలవి.

తమ జీవితాల్ని స్పష్టంగా అవగాహన చేసుకోగలిగితేనే వ్యక్తులకు మనుగడ సుఖంగా వుంటుంది. అందుకే మా భూమి ఆరోజుల్లో నిజాం ప్రభుత్వాన్ని ఒక కుదుపు కుదిపింది !

నిజాంకు మిత్రులుగా వ్యవహరించిన కొందరు ఆంధ్రప్రాంత అధికారులు తమ బ్రిటిష్ కాలంనాటి అలవాట్లు వదులుకోలేక నిరంకుశంగానే ప్రవర్తిస్తూ, పశ్చిమగోదావరి జిల్లాలో మొదటిగా 1947లోనే ఈ నాటక ప్రదర్శనని నిషేధించారు.

నల్గొండ జిల్లాలో జరిగిన ప్రజా పోరాటాన్ని గురించి ఈ నాటకం వ్రాయబడింది. ఆ పోరాటంలో 240 గ్రామాలపై పోలీసు దాడులు జరిగాయి. 8,500 మంది అరెస్టు అయ్యారు. 15,390 మంది ప్రజలు హింసాకాండకు గురయ్యారు. 12 లక్షల 25 వేల రూపాయల విలువైన ఆస్తి ఆ రోజుల్లో లూటీ అయ్యింది. 52 మంది వీరులు ప్రాణాలు

కోల్పోయారు. 64 మంది స్త్రీలను మానభంగం చేశారు. వాళ్ళలో ఇద్దరు మరణించారు. ఈ మహోజ్వల పోరాటమే మమ్మల్ని ఈ నాటకం రాయడానికి ప్రోత్సహించింది" అని రాసుకున్నారు రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు.

1947లో ఈ నాటకం అచ్చులో వెలువడింది. డా॥ బెజవాడ గోపాలరెడ్డి ఈ నాటకం మీద తన అభిప్రాయం రాస్తూ "ఈ కథలో ప్రజలనేక కష్టాలు పడ్డారు. నష్టాలనుభవించారు. ఈ విషాదాన్నంతా సంఘంగా మార్చుకున్నారు. ఐక్యమయ్యారు. పోరాడారు. విజయం పొందారు. మన గ్రామాల్లో కూడా ఇవి నిత్యం జరుగుతున్నవే! జగన్నాథరెడ్డి వంటి దేశ్‌ముఖ్‌లు, ఒక్క నైజాంలోనే కాదు, మన ప్రాంతాల్లో కూడా వూరూరా వున్నారు. ఇందులో దినదినం నిరుపేదలు పడే కష్టాలు చూశాం. హృదయాలు ద్రవించాయి. కన్నీళ్ళు కార్చాం..." అని రాశారు.

స్వాతంత్ర్యం సిద్ధించేనాటికి ఇది అటు తెలంగాణాలోనూ, ఇటు ఆంధ్రప్రాంతంలో కూడా సహజంగా వున్న పరిస్థితి.

వరంగల్లుని "మా భూమి" (రాజధాని)గా చేసి, ముక్కోటి తెలుగు బిడ్డలు ఏకమై విశాలాంధ్ర స్థాపించేందుకు ఇటువంటి నాయకులు కృషి చేయాలని కళా వెంకట్రావు ఈ నాటకాన్ని ఆ రోజుల్లో చూసి తన అభిప్రాయాన్ని చెప్పారు. విశ్వనాథ సత్యనారాయణ గారు – "సమాధుల దగ్గర నిల్చొని వీరారెడ్డి, సుభాన్, రాముడు మాట్లాడే మాటలు వింటే శోకరసం పొంగివస్తుంది" అన్నారు.

ఆనాటి సమస్యల్ని ఇలా చదువుతుంటే మనకే నరాలు పొంగుతున్నాయి కదా... ప్రజల్లో ఈ చైతన్యాన్ని రగిలించడమే... ఈ నాటకం లక్ష్యం. ఇది తెలంగాణాకు మాత్రమే సంబంధించిన సమస్య కాదు– యావదాంధ్రులకూ సంబంధించిన సమస్య. యావద్భారత దేశానికి సంబంధించిన సమస్య.

మౌలికంగా, ఆనాటికి ఈ నాటికి ఈ అరవై ఏళ్ళలో 'ప్రజాపీడన' చేసే విషయంలో పాలకుల విధానంలో మార్పేమీలేదని ఈ నాటకం ఈనాటికీ నిరూపిస్తోంది !

సమస్య అదే ...

పాత్రలు అవే ...

ప్రాంతం దేశం అంతా...

పేరుకు ప్రభుత్వాలు మార్తున్నట్లు కన్పిస్తున్నాయి గాని, పాలనా విధానం మాత్రం అదే... ఆనాటికీ – ఈనాటికీ... రేపైనా బావుంటుందని ఆశిద్దాం... రండి ! "మా భూమి"ని సందర్శిద్దాం !!

# 1

# "బందగీ" వీరుడి సమాధి

బందగీ అనే పోరాటయోధుడు, ఒక సామాన్య ముస్లిం రైతు. దేశముఖును ఎదిరించి 12 సంవత్సరాలు తీవ్రంగా పోరాడి నేలకొరిగాడు. అతని సమాధి దగ్గర ఆ మహావీరుడికి నివాళులర్పిస్తూ రైతులు వీరారెడ్డి, దాదాసాహెబ్, సుభాన్, రామిరెడ్డి వీళ్ళంతా బందగీ చేసిన పోరాటం గురించి మాట్లాడుకుంటూ వుంటారు.

వీరారెడ్డి భార్య సీతమ్మ, చెల్లెలు కమల ఆ సమాధి మీదే అగరువత్తులు వెలిగించి పూలుచల్లి పూజ చేస్తారు.

'బందగీ ఉర్సు' ఆ రోజు. ఆయన సమాధిని సందర్శించుకోవడానికి ఈ ఏడాది జనం ఇసకవేస్తే రాలనంత తొక్కిడిగా వచ్చారు. ఏ ఏడుకాయేడు జనం రాక పెరిగిపోతూ వుంది. ముందుముందు ఇంకావస్తారని ఆశించాడు దాదాసాహెబ్. దేశముఖు జగన్నాథరెడ్డి ఈ ఉరుసులో ప్రజలెవ్వరూ పాల్గొనకూడదని చాటింపు వేయించాడు. ఎప్పుడూ కన్నా ఎక్కువమంది ప్రజలు వచ్చారు. అదే ప్రజాప్రతిఘటనకు పునాది !

బందగీ చచ్చిపోయి అప్పటికి పదేళ్ళు. ఈ పదేళ్ళ కాలంలోనే అతని కీర్తి చుట్టుప్రక్కల ప్రజల్లో బాగా పాకిపోయింది! దూరదూర ప్రాంతాలనుంచి కూడా జనం వస్తున్నారు సమాధి దర్శనానికి. జనం ఆయనగురించి కథలు కథలుగా చెప్పుకోవడం మొదలుపెట్టారట.

"అవును అతను చేసిన త్యాగం అలాంటిది. ఆ రోజుల్లో ఒక్కడే దేశ్‌ముఖ్‌తో ఎదిరించి పోరాడాడంటే మాటలా? అందులో విశునూరు దేశ్‌ముఖ్ అంతటివాడితో...' ' అనుకొంటూ వుంటారు వీరారెడ్డి, సుభాన్, రామిరెడ్డి వీళ్ళంతా!

"విశునూరు దేశ్‌ముఖ్ జగన్నాథరెడ్డికి బందగీతో తగువు దేనికొచ్చిందీ...?" అనడిగింది వీరారెడ్డి భార్య సీతమ్మ.

"ఏముందీ – పదిమందిలో ఔననిపించుకోవడమే" నంటాడు సుభాన్. కర్కోటకుల పెత్తందారీ తనమే గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం కావడానికి ముఖ్య కారణం మనదేశంలో! "తను ఔననిపించుకోవాలి. తనని కాదనేవాడు ఎవడూ వుండకూడదు–" అధికారం చేతికొచ్చిన ప్రతివాడికి ఈ లక్షణం సహజంగా వుంటుంది. జగన్నాథరెడ్డి కర్కోటకులైన అధికారులకు ఒక ప్రతినిధి అంతే !

పదిమందీ 'బందగీ' చుట్టూ చేరితే, ఇంకా వీడిపెత్తనం ఎలా సాగుతుంది వదినా... అందుకే బందగీ అడ్డు తొలగించాడని వివరించింది వీరారెడ్డి చెల్లెలు కమల.

బందగీ చాలా చిన్నవయసులోనే తిరుగులేని తీర్పులు చెప్పేవాడు. ఊరి తగాదాల నుంచి మొగుడూ పెళ్ళాల తగువుల దాకా, జనం తీర్పుల కోసం అతని దగ్గరకు వెళ్ళేవారట.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Maa+Bhoomi**

* * *